హేమ కమిటీ నివేదికపై ఏం చర్యలు తీసుకున్నారు
2 లో..

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..




సంపుటి : 22 సంచిక : 274 | బుధవారం సెప్టెంబర్ 11 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5



# దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్

## ఫ్యూచర్ స్టేట్‌గా అభివృద్ధి చేస్తున్నాం

## వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం

- దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక భూమిక
- రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి
- రాష్ట్రాల పన్నుల వాటాను 41 నుంచి 50శాతానికి పెంచాలి
- 16వ ఆర్థిక సంఘం భేటీలో సిఎం రేవంత్ సూచన



2 లో

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 10

దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. ఈ డిమాండ్ ను మీరు నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని రేవంత్ అన్నారు. తెలంగాణకు తగినంత సహాయం అందించాలని.. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామని తెలిపారు.

# నిబంధనల మేరకే గాంధీ నియామకం

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 10

- స్పీకర్ నిర్ణయాన్ని తప్పు పట్లలేం
- బిఆర్ఎస్ నేతల్లో విభేదాలకు తాము స్పందించం
- శాసనసభా వ్యవహారాశాఖ మంత్రి శ్రీధర్ బాబు



పీఏసీ చైర్మన్‌గా అరికపూడి గాంధీ నియామకాన్ని శాసనసభ వ్యవహారాశాఖ మంత్రి శ్రీధర్ బాబు సమర్థించారు. శాసనసభ నియమాల ప్రకారమే పీఏసీ ఛైర్మన్‌ను స్పీకర్ నియమించారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

## వర్ధంతి సందర్భంగా కెసిఆర్ నివాళి



2 లో

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 10

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు.

# గతేడాది మాదిరే నిమజ్జనాలు

- నిమజ్జనం చేయకుండ నిరోధించాలని పిటిషన్
- పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు
- హుస్సేన్ సాగర్ చుట్టూ కంచె ఏర్పాటు
- నిమజ్జనాలపై తొలగని సందిగ్ధత

2 లో

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 10



హుస్సేన్ సాగర్ లో వినాయక నిమజ్జనానికి తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏటా తరహాలోనే ఈసారి కూడా హుస్సేన్ సాగర్‌లో గణేశ్ నిమజ్జనాలను నిషేధించాలని మరోసారి హైకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలకు ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# 2కోట్ల విరాళం అందించిన హైదరాబాద్ రేస్‌క్లబ్

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 10



2 లో

# టిపీసీసీ అధ్యక్షుడిని సన్మానించిన కబురు సీఎండి శివకుమార్ గౌడ్

- కాంగ్రెస్ లో కష్టానికి తగ్గ ఫలితం..
- బీసీ వర్గాల్లో వెల్లివిరిసిన ఆనందం..
- కబురు సీఎండీ తీస్మార్ ఖాన్ శివన్న..



కబురు న్యూస్,హైదారాబాద్,సెప్టెంబర్ 10 :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడిగా నియామకమైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మంగళవారం ఆయన నివాసంలో సిఎండి తీస్మార్ ఖాన్ శివన్న అలియాస్ శివకుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కబురు సీఎండి శివన్న మాట్లాడుతూ,సామాన్య రైతు కుటుంబంలో పుట్టి,కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ నాయకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి టీపీసీసీ అధ్యక్షుడిగా ఎదగడంలో ఆయన కృషి,నీతి నిజాయితీ పట్టుదల కనిపిస్తుందని అన్నారు.నమ్మిన సిద్ధాంతాలకు పార్టీ నిబంధనలకు,పార్టీ శ్రేయస్సు కోసం కష్టపడి పని చేసిన ఆయనకి కాంగ్రెస్ అధిష్టానం టీపీసీసీ అధ్యక్షత పదవితో సముచిత స్థానం కల్పించడం హర్షణీయమన్నారు.మహేష్ గౌడ్ నియామకం వల్ల బీసీ వర్గాల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు.టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తాను ఏ స్థాయిలో ఉన్న అందరితో చిన్న పెద్ద తేడా లేకుండా ఆప్యాయంగా పలకరిస్తూ,అందరి ఆదరాభిమానాలు పొందిన నాయకుడు మహేష్ కుమార్ గౌడని అన్నారు.రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా విధులు నిర్వహిస్తూ,గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం కోసం తాను ఎమ్మెల్యే టికెట్ కూడా త్యాగం చేశారని,పార్టీ అధికారంలోకి రాగానే మహేష్ కుమార్ గౌడ్ కు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టడంతో పార్టీని నమ్ముకున్న కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిబద్ధత ప్రతి ఒక్కరికి అర్థమైందన్నారు.టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తూ,పార్టీని బలోపేతం చేయడంతో పాటు,రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తూ,భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# దివ్యమైన రికార్డు



పది రోజుల క్రీడా సంరంభానికి తెర పడింది. ప్యారిస్‌లో వేసవి ఒలింపిక్స్ ముగిసిన వెంటనే కొద్ది రోజులకే ఆరంభమైన పారాలింపిక్స్ ఆదివారం పూర్తయ్యేసరికి భారత బృందం కొత్త చరిత్ర సృష్టించింది. కనివిని ఎరుగని రీతిలో 29 పతకాలు (7 స్వర్ణాలు, 9 రజతాలు, 13 కాంస్యాలు) సాధించి సత్తా చాటింది. వెంట్రుక వాసిలో తప్పిపోయిన పతకాలను కూడా సాధించి ఉంటే, ఈ స్కోర్ 30 దాటిపోయేది. సాధారణ ఒలింపిక్స్‌లో ఇప్పటికీ రెండంకెల స్కోరును సాధించలేకపోయిన మన దేశం, దివ్యాంగులైన క్రీడాకారులతో సాగే పారాలింపిక్స్‌లో మాత్రం వరుసగా రెండుసార్లు ఆ ఘనత సాధించడం విశేషం.త్రుటిలో తప్పిన పతకాలతో ఈ ఏటి ప్యారిస్ సాధారణ ఒలింపిక్స్ మిశ్రమ ఫలితాలు అందిస్తే, ఈ పారాలింపిక్స్ మాత్రం మరిన్ని పతకాలతో ఉత్సాహం పెంచాయి. పైగా, ఆ ఒలింపిక్స్‌తో పోలిస్తే ఈ క్రీడా మహోత్సవంలో అయిదు రెట్లు ఎక్కువ పతకాలు సాధించడం గమనార్హం. మొత్తం 549 పతకాలకు జరిగే ఈ పోటీల్లో 23 క్రీడాంశాలకు గాను 12 అంశాల్లోనే పాల్గొన్న మన బృందం ఈసారి పతకాల పట్టికలో టాప్ 20లో నిలవడం చిరస్మరణీయం.మూడేళ్ళ క్రితం 2021 టోక్యో పారాలింపిక్స్‌లో మనం 19 పతకాలు గెలిచి చరిత్ర సృష్టిస్తే, ఇప్పుడు అంతకన్నా మరో 10 ఎక్కువ సాధించి, సంచలనం రేపాం. నిజానికి, 1972లో మురళీకాంత్ పేట్కర్ భారత్ పక్షాన తొట్టతొలి పారాలింపిక్ పతక విజేత. 1984లో మాలతీ కృష్ణమూర్తి హొల్లా భారత్ పక్షాన తొలి మహిళా పారాలింపియన్. అయితే, 2016 వరకు మన మహిళలెవ్వరూ పతకాలు సాధించలేదు.అప్పటి నుంచి పారాలింపిక్స్‌లో భారత్ పక్షాన కేవలం ముగ్గురంటే ముగ్గురు మహిళలే (దీపా మాలిక్ – 2016లో రజతం, అవనీ లేఖరా – 2020లో స్వర్ణం – కాంస్యం, భావినా పటేల్ – 2020లో రజతం) విజేతలుగా నిలిచారు. అలాంటిది ఈసారి భారత్ పక్షాన పతకాలు సాధించినవారిలో 10 మంది మహిళలే. తాజాగా 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ స్టాండింగ్‌లో స్వర్ణంతో ఇప్పటికి 2 పారాలింపిక్ స్వర్ణాలు గెలిచిన అవని మినహా మిగతా తొమ్మిది మందీ సరికొత్త విజేతలే. మన మహిళా అథ్లెట్లకు పారాలింపిక్స్‌లో ఇది అసాధారణ విజయం.ఎవరికి వారు ఎన్నో సవాళ్ళను అధిగమిస్తూ, అంచనాల ఒత్తిడిని తట్టుకొని ఈ ఘనత సాధించారు. ప్రతి ఒక్కరిదీ ఒక్కో స్ఫూర్తిగాథ. ముఖ్యంగా తెలుగు బిడ్డ దీప్తి జీవాంజి లాంటివారి కథ మనసుకు హత్తుకుంటుంది. దివ్యాంగురాలైన ఆమె ఆటల్లో పైకి వచ్చి, పతకాల కల నెరవేర్చేందుకు తల్లితండ్రులు ఎన్నో త్యాగాలు చేశారు. ఆఖరికి వరంగల్‌లోని తమ భూమి కూడా అమ్మేశారు. దీప్తి తాజా పారాలింపిక్స్‌లోనూ పతకం సాధించడమే కాక, తనను వదిలేయకుండా ఇంత పైకి తీసుకొచ్చిన కన్నవారి కోసం అదే స్థలాన్ని తిరిగి కొని బహూకరించడం ఎంతోమందికి స్ఫూర్తినిచ్చే మానవీయ గాథ. ఇలాంటి కథలు ఇంకా అనేకం. ఇక, పేరున్న క్రీడా తారలైన జావలిన్ త్రోయర్ సుమిత్ ఆంటిల్, హైజంపర్ మారియప్పన్ తంగవేలు లాంటి వారే కాక అంతగా ప్రసిద్ధులు కాని అథ్లెట్లు సైతం ఈసారి పతకాల విజేతలుగా నిలవడం విశేషం. పతకాలు సాధించడమే కాక, పలువురు భారతీయ అథ్లెట్లు సరికొత్త మైలురాళ్ళను చేరుకొని, చరిత్ర సృష్టించడం గమనార్హం. క్రీడాసంఘాలను రాజకీయ పునారావాస కేంద్రాలుగా మార్చి, వాటిని అవినీతి, ఆశ్రిత పక్షపాతాలకు నెలవుగా మారిస్తే జరిగే అనర్థాలు అనేక చోట్ల చూస్తూనే ఉన్నాం. రెజ్లింగ్ సంఘం లాంటి చోట్ల గత రెండేళ్ళలో జరిగిన పరిణామాలే అందుకు నిదర్శనం. అలాంటివాటి వల్ల ఒలింపిక్స్ సహా అంతర్జాతీయ వేదికలపై పతకాలు పోగొట్టుకున్నాం. పారాలింపిక్స్‌లో మాత్రం మెరుగైన ప్రదర్శన చూపగలిగామంటే ఆ జాడ్యాలు ఇక్కడ దాకా పాకలేదని సంతోషించాలి. కేంద్రం, కార్పొరేట్ సంస్థలు అందించిన తోడ్పాటు ఈ దివ్యాంగ క్రీడాకారులకు ఊతమైందని విశ్లేషకుల మాట. గడచిన టోక్యో గేమ్స్‌కు రూ. 26 కోట్లు, 45 మంది కోచ్‌లతో సన్నాహాలు సాగించిన ప్రభుత్వం ఈసారి రూ. 74 కోట్లు ఖర్చు చేసి, 77 మంది కోచ్‌లతో తీర్చిదిద్దడం ఫలితాలిచ్చింది. వివిధ దేశాల నుంచి దాదాపు 4400 మందికి పైగా పారా అథ్లెట్లు పాల్గొన్న ఈ క్రీడా సమరంలో మన దేశం నుంచి ఎన్నడూ లేనంతగా ఈసారి 84 మంది పాల్గొన్నారు. ఈ ప్రపంచ పోటీలకు దాదాపు 20 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడవడం, రోజూ ఈ జీవన విజేతల విన్యాసాలు చూసేందుకు స్టేడియమ్ నిండుగా జనం తరలిరావడం చెప్పుకోదగ్గ విషయం. మరి, చెదరని పోరాటపటిమతో శారీరక, సామాజిక అవరోధాలన్నిటినీ అధిగమిస్తున్న దివ్యాంగులకు మన దేశంలో పాలకులు చేయవలసినంత చేస్తున్నారా అన్నది మాత్రం ప్రశ్నార్థకమే. 'దివ్యాంగుల హక్కుల చట్టం– 2016' లాంటివి ఉన్నా, ఇవాళ్టికీ మనదేశంలో మహానగరాల్లో సైతం పాఠశాలల్లో, ప్రయాణ సాధనాల్లో, కార్యాలయాల్లో, బహిరంగ ప్రదేశాల్లో వారికి కావాల్సిన కనీస వసతులు మృగ్యం. అయిదేళ్ళలో ఆ పని చేయాలని చట్టపరమైన సంకల్పం చెప్పుకున్నా, ఆచరణలో జరిగింది అతి తక్కువన్నది నిష్ఠురసత్యం. చివరకు చట్టం కింద చేపట్టాల్సిన పథకాలకూ కేంద్ర ప్రభుత్వం నిధుల్లో కోతలు పెట్టడం విషాదం. ఈ పరిస్థితి మారాలి. సమాజంలోనూ, సర్కార్‌పరంగానూ ఆలోచన తీరూ మారాలి. ఆ రకమైన ప్రోత్సాహంతో దివ్యాంగులు మరింత పురోగమించ గలరు. తాజా విజయాల రీత్యా మనవాళ్ళకు మరింత అండగా నిలిస్తే, విశ్వవేదికపై వారు భారత ఖ్యాతిని ఇనుమడింపజేయగలరు. అలా చూసినప్పుడు ప్యారిస్ పారాలింపిక్స్ విజయాలు ఆరంభం మాత్రమే. వచ్చే 2028 నాటి లాస్ ఏంజెల్స్ గేమ్స్‌కు అంచనాలు ఆకాశాన్ని అంటుతాయి. ప్రభుత్వ ప్రోత్సాహం, పారా అథ్లెట్స్ ప్రతిభ తోడై ఇదే దూకుడు కొనసాగిస్తే అద్భుతాలూ జరుగుతాయి.

# దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని మేం నమ్ముతున్నామని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. నేడు ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. పన్నుల నుంచి తెలంగాణకు వచ్చే ఆదాయం వాటాను 41శాతం నుంచి 50శాతానికి పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని.. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారన్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని భట్టి కోరారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నదని... వేగంగా అడుగులు వేస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6.85 లక్షల కోట్లకు పైగా రుణపారంతో సతమతం అవుతున్నదన్నారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలన్నారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని... చారిత్రిక కారణాల వల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉన్నదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం మధ్య పెద్ద అంతరం ఉందని వెల్లడించారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందన్నారు. సమానతల పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

# గతేడాది మాదిరే నిమజ్జనాలు

మొదటిపేజీ తరువాయి

పిటిషన్ విచారణ సందర్భంగా హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలు చేయవద్దని, నీరంతా కలుషితం అవుతోందని పిటిషనర్ వాదనలు వినిపించారు. నిమజ్జనాల విషయంలో గతేడాది హైకోర్టు ఇచ్చిన తీర్పునే ఈసారి కొనసాగించాలని కోర్టును అభ్యర్థించారు. అంతేకాకుండా ప్రస్తుతం కీలకంగా ఉన్న 'హైడ్రా'ను కూడా ఇందులో ప్రతివాదిగా చేర్చాలని విన్నవించారు. అయితే, పూర్తి వాదనలు విన్న తర్వాత ధర్మాసనం 'హైడ్రా'ను ప్రతివాదిగా చేర్చడానికి ఒప్పుకోలేదు. చివరి నిమిషంలో కోర్టు ధిక్కరణ పిటిషనర్ సరికాదని కోర్టు తప్పుబట్టింది. అలాగే ఆ పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో వినాయక నిమజ్జనాలకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు అయింది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం మరోసారి ఆంక్షల ఉచ్చులో చిక్కుకుంది. హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జానికి క్రేన్లు ఏర్పాటు చేశామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు వెనక్కి తగ్గింది. హుస్సేన్‌సాగర్‌లో ఇప్పుడు ఎటు చూసినా ఇనుప జాలీలు కనిపిస్తున్నాయి. నిమజ్జనాలకు అనుమతి లేదనే బ్యానర్లు వాటికి కట్టారు.హుస్సేన్ సాగర్‌లో గణెశిష్ నిమజ్జనానికి అనుమతి లేదు.. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు జిహెచ్‌ఎంసి కమిషనర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ పేర్లతో బ్యానర్లు కట్టారు. దీంతో హుస్సేన్ సాగర్లో గణెశిష్ విగ్రహాల నిమజ్జనం జరుగుతుందా..? లేదా? అనే ఉత్కంఠ కొనసాగుతోంది. మరోవైపు హుస్సేన్‌సాగర్‌లో గణపతి విగ్రహాల నిమజ్జనాలకు అనుమతి ఇవ్వకుండా గతంలో ఉన్న ఆదేశాలు అమలు చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది.. వినాయక నిమజ్జనం సందర్భంగా గతేడాది విగ్రహతయారీదారులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు ఇచ్చింది. హుస్సేన్ సాగర్ సహ, హైదరాబాద్‌లోని జలవనరుల్లో ఎక్కడా విగ్రహాలు నిమజ్జనం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. గతేడాది నిమజ్జానికి నాలుగు రోజుల ముందు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలు ఈసారి అమల్లయ్యేలా చూడాలని పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు.మరోవైపు హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనంపై ఆంక్షల నేపథ్యంలో భాగ్యనగర ఉత్సవ కమిటీ సభ్యులు ఏం విధంగా స్పందిస్తారనేది కూడా ఆసక్తికరంగా మారింది.. వాస్తవానికి వినాయక విగ్రహాల నిమజ్జనం వేళ సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ రకాల విగ్రహాలతో ట్యాంక్‌బండ్ వద్దకు తరలివస్తారు? ప్రతి ఏడాది గణెశిష్ నిమజ్జనం సమయానికి ఈ అంశం తెర మీదికి వస్తుంది. దీంతో హైకోర్టు సైతం ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించడం పరిపాటిగా మారింది. దానికి అనుగుణంగా బేబీ పాయింట్స్ ను ఏర్పాటు చేశామని, మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రభుత్వం వివరణ ఇస్తోంది.

# 2కోట్ల విరాళం అందించిన హైదరాబాద్ రేస్‌క్లబ్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు జన జీవనం స్తంభించిపోయింది. భారీ వర్షాలకు పలు చోట్ల చెట్లు, కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పంటలు దెబ్బతిన్నాయి.ఈ వరదలకు అనేక మంది ప్రజలు ఇళ్లను కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో వరుణుడు బీభత్సం సృష్టించాడు. ఈ క్రమంలో ఖమ్మం వరద బాధితులను ఆదుకునేందుకు హైదరాబాద్ రేస్ క్లబ్ ముందుకొచ్చింది. తనవంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 2 కోట్లను విరాళంగా అందజేసింది. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో రూ.2 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెకి రేస్ క్లబ్ డైరెక్టర్, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు శ్రీ రామసహాయం రఘురాంరెడ్డి, మరో డైరెక్టర్ నర్సింహా రెడ్డి అందజేశారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

మొదటిపేజీ తరువాయి

ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని కేసీఆర్ చెప్పారు. ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించేదిశగా ఆమె జయంతిని తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని హరీశ్ రావు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేసింది. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# భద్రాచలం వద్ద మళ్లీ పెరిగిన వరద

## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాచలం,సెప్టెంబర్10

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మళ్లీ పెరుగుతున్నది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎగువన నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. దీంతో సోమవారం నుంచి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. మంగళవారం ఉదయం 45 అడుగులు దాటింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీచేశారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద 9 లక్షల 46 వేల 412 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదలవుతోంది. వరద మరింత పెరిగే అవకాశం ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీచేశారు.

# హేమ కమిటీ నివేదికపై ఏం చర్యలు తీసుకున్నారు

**మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏం చేశారు**
**నాలుగేళ్లుగా ఖాళీగా కూర్చున్నారా..**
**కేరళ సర్కార్‌కు హైకోర్టు అక్షింతలు**

**తిరువనంతపురం,సెప్టెంబర్10**

హేమ కమిటీ రిపోర్ట్ గత కొన్ని రోజులుగా మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేస్తోంది. ఎంతోమంది నటీమణులు చిత్ర పరిశ్రమలో తాము ఎదుర్కొన్న పరిస్థితులను బయటకు వెళ్లగక్కుతున్నారు. ఈ తరుణంలో కేరళ హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులను ఆ కమిటీ బయటపెట్టిన తర్వాత కూడా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారా..?అంటూ ప్రభుత్వం తీరుపై ఆందోళన వ్యక్తంచేసింది. రాష్ట్రం ఉదాసీన వైఖరి మమ్మల్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఒక కమిటీ వేసి, నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏం చేస్తున్నారు..? మనలాంటి రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఉండటం దారుణం. మన రాష్ట్రంలో మహిళల జనాభానే అధికం. ఈ వేధింపుల వ్యవహారం చిన్న విషయం కాదు. సిట్ అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి' అని కోర్టు పేర్కొంది. అలాగే ప్రభుత్వం మౌనాన్ని ఒక అవకాశంగా చూడొద్దని, ఈ వివక్షాపూరిత పరిస్థితులు మారాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న చట్టాలతో సమస్యలకు పరిష్కారం లభించకపోతే.. కొత్త చట్టాలను తీసుకురావడం గురించి ప్రభుత్వాలు యోచించాలని సూచించింది.

2017లో కొచ్చిలో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం సృష్టించింది. రౌడీలతో ఆమెపై లైంగిక వేధింపులు జరిపినట్లు నటుడు దిలీప్‌పై ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో అతడు అరెస్టు అయ్యాడు. ఈ నేపథ్యంలో మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో కమిటీని ఏర్పాటుచేసింది. ఇటీవల ఈ కమిటీ మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై పలు దిగ్భ్రాం÷–రతికర విషయాలను నివేదికలో పేర్కొంది. సినీ పరిశ్రమలో మహిళల సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతికరంగంలో మహిళల భాగస్వామ్యం మొదలైన విషయాలపై అధ్యయనం చేసిన కమిటీ.. పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. పలువురు సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం 235 పేజీల నివేదికను కేరళ
ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక బయటకు వచ్చిన తర్వాత పలువురు నటీమణులు తాము ఎదుర్కొన్న వేధింపులను బయటకు వెల్లడించారు. ఈ ఆరోపణలు కేరళలో సంచనలం సృష్టించాయి. దాంతో కేరళ చిత్రసీమకు చెందిన అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్సుకు మోహన్‌లాల్‌తో సహా ఇతర సభ్యులు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు, నటీమణుల ఆరోపణలు తీవ్రమైన నేపథ్యంలో వాటిని విచారించేందుకు ముఖ్యమంత్రి విజయన్ ఏడుగురు సభ్యులతో సిట్ ఏర్పాటుచేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు.

## డపల్లి లో చాకలి ఐలమ్మ వర్ధంతి...



**కబురు న్యూస్,ఎడపల్లి సెప్టెంబర్ 10..**

ఎడపల్లి మండల కేంద్రంలో తెలంగాణా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండేంగల శ్రీనివాస్, మాజీ జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజిత ఎల్లయ్య యాదవ్, మాజీ సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ పోలా మల్కారెడ్డి, మాజీ ఎంపీటీసీ గుంజరి మనీష్ రాజు, గ్రామ పెద్దలు బంజ కామప్ప, జనగాం మోహన్ రెడ్డి, మండల రజక సంఘం అధ్యక్షులు దెగమా ముత్యం, ప్రధాన కార్యదర్శి మల్లెపూల శ్రీనివాస్, మండల రజక సోదరులు, మార్కెట్ కమిటీ డైరక్టర్ చేపూర్ కిషోర్, లక్ష్మణ్, లింగయ్య, సురేష్, స్థానిక రజకులు, సుదర్శన్, భాస్కర్, నాగయ్య, సాయిలు, బాబాయ్య, గంగశేఖర్, అబ్బులు, హన్మాండ్లు, మహిళలు ఉమా, పద్మ, లలిత, రేఖ, జ్యోతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేషన్ చైర్మన్

### - పార్టీకోసం కష్టపడ్డ నాయకునికి తగిన గౌరవం... కార్పొరేషన్ చైర్మన్ కాసుల



**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 10**

పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్తకు, నాయకున్ని గుర్తించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అందుకు నిదర్శనమే టీపీసీసీ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు దక్కిన గౌరవమన్నారు. టిపిసిసి అధ్యక్షుడిగా నియమకమైన మహేష్ కుమార్ గౌడ్ ను మంగళవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ లో కార్యకర్త నుండి అంచలంచలుగా ఎదిగి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీగా, తన బాధ్యతను నిర్వహిస్తూ పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకున్నారని, దీనికి కాంగ్రెస్ అధినాయకత్వం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను నియమించినందుకు బాన్సువాడ నియోజకవర్గం తరపున, కాంగ్రెస్ కార్యకర్తల తరపున ఆయనకు ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు. టీబీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించినందుకు జాతీయ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ,లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పార్టీని ముందుండి నడిపించి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డల్లాస్ విమానాశ్రయంలో రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 10**



అమెరికా దేశ రాజధాని వాషింగ్టన్ డిసి నగరంలో ప్రవాస భారతీయులతో ఏర్పాటు చేసిన సమావేశం కార్యక్రమానికి సోమవారం డల్లాస్ విమానాశ్రయంలో లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డల్లాస్ లో రాహుల్ గాంధీ కార్యక్రమాలను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దగ్గరుండి పర్యవేక్షిస్తూ, కాంగ్రెస్ పార్టీ ప్రవాస భారతీయులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు..



**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 10**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని ఆమె విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర ఏనలేనిదని ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వాలు నడుచుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ జూబెర్, సాకలి సాయిలు, శివసూరి, మహేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంత్యక్రియలలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ....

**కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్10..**





వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ తండ్రి శ్యామ్ రావు అంత్యక్రియలలో ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. సుజాత సూర్యవంశీ తండ్రి మాణిక్ రావు సోమవారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ మహాజన నేత మందకృష్ణ మాదిగ మంగళవారం బెల్లాల్ గ్రామంలో నిర్వహించిన మాణిక్ రావు అంత్యక్రియలకు హాజరై పాడెను మోశారు. సుజాత సూర్య వంశీ తండ్రి అకాల మరణం పట్ల ఆయనకు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి మనోధైర్యాన్నిచ్చారు. ఎంఎస్పి జాతీయ నాయకులు మాణికోళ్ల గంగాధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ, ప్రధాన కార్యదర్శి లసింగరి భూమయ్య మాదిగ, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు పద్మ, సావిత్రి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ మాదిగ, బోధన్ పట్టణ అధ్యక్షులు తాడెం అబ్బయ్య మాదిగ, సీనియర్ నాయకులు గంధమాల చంద్రయ్య మాదిగ, జాదవ్ ఫకీర నాయక్, స్వప్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి ఐలమ్మకు ఘన నివాళులు...

**కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్10..**





వీరనారి చాకలి ఐలమ్మకు బోధన్ పట్టణంలో ఘన నివాళులు అర్పించారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో, శక్కర్ నగర్ లోని రజక సంఘం కమ్యూనిటీ భవనం వద్ద రజక సంఘం ప్రతినిధులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజాకార్లు, భూస్వాములు, దొర ఆగడాలను ఎదురొడ్డి నిలిచిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.మహిళలు ఇంటి నుంచి బయటకు రావడానికే ఆలోచించే రోజులలో సమాజంలో జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు పోరాటం చేశారన్నారు. ఐలమ్మ సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం ఆమె జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు దేశాయ్, నక్క లింగారెడ్డి, చౌదరి నడిపి గంగాధర్, పెద్ద ఉషయ్య, గడ్డం మోహన్, పెంటోల్ల లక్ష్మణ్, మల్లె పూల శంకర్, పెంటోల్ల ధర్మయ్య, గడ్డం నారాయణ, గడ్డం నాగయ్య, జోగొల్ల ప్రసాద్, బాబు ,మల్లె పూల శంకర్ ,మల్లె పూల మాధవ్, ఉషాపోల్ల శంకర్, స్వామి, శక్కర్ నగర్ సంఘం సభ్యులు నర్సింలు, అశోక్, రాజేష్, శివ, సాయిచంద్, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి...

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..



**కబురు న్యూస్, బోధన్ సెప్టెంబర్ 10..**

గణేష్ ఉత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రజలకు సూచించారు. మండపం నిర్వాహకులు వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో బోధన్ సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధున్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంగళవారం సందర్శించారు. అనంతరం శక్కర్ నగర్ రామాలయం, రాకాసిపేట్ లోని భీముని గుట్ట వద్ద, సాయిబాబా ఆలయంలో గల వినాయక మండపాలలో గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద తగు జాగ్రత్తలు చేపడుతూ భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పండగను అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. వినాయకుల నిమజ్జనం శోభయాత్రలో ఎవరికి ఇబ్బంది కలగకుండా, గొడవలకు తావివ్వకుండా శాంతియుతంగా గణనాథుల నిమజ్జనం జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సంధ్య దామోదర్, టీపీసీసీ డెలిగేట్ బి.గంగాశంకర్, తహసీల్దార్ విఠల్, ఏసీపీ శ్రీనివాస్, సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, నాయకులు తూము శరత్ రెడ్డి, దాము, హరికాంత్ చారి, పాషా, నాగేశ్వరరావు, చీల శంకర్, విష్ణు వర్ధన్ రెడ్డి, చిరంజీవి,గుండేటి రాములు, మహేష్, తదితరులు ఉన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

## రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్





### - బయోడిగ్రెడబుల్ ఫ్యాక్టరీని పరిశీలించిన కార్పొరేషన్ చైర్మన్

**కబురు న్యూస్,హైదరాబాద్, సెప్టెంబర్ 10**

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకార అందించినట్లయితే పర్యావరణ పరిరక్షణకు తోడ్పడిన వారమవుతామని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. మంగళవారం హైదరాబాదులోని చర్లపల్లి లో గల బయోడిగ్రేడబుల్ ఫ్యాక్టరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ప్లాస్టిక్ వినియోగం వల్ల జంతువులకు, మనుషులు తీవ్ర అనారోగ్యాన బారినపడి ఆస్పత్రుల బారినపడి లక్షలు ఖర్చు చేసుకుంటున్నారన్నారు. ప్లాస్టిక్ రహి త సమాజం కోసం బయోడిగ్రే డబుల్ ద్వారా ఉత్పత్తి అవుతున్న వస్తువులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆగ్రో సంస్థ ద్వారా బయోడిగ్రేడబుల్ ఉత్పత్తులను తయారుచేసి ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ప్రతినిధులు కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజుకు మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ ఎండి రాములు, కంపెనీ ప్రతినిధులు, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# రోగులకు పండ్లు పంపిణీ చేసిన హ్యూమానిటీ సభ్యులు



**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 10**

బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం హ్యూమానిటీ సొసైటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మించిన నెల సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త మానవాళికి శాంతి సందేశం ఇస్తూ ప్రజలందరూ సన్మార్గంలో నడవాలని సూచించారని ఆయన బాటలో నడుస్తూ సమాజ శ్రేయస్సు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ విజయలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు హాఫీజ్ షకీల్, మౌలానా, ఇంతియాస్, హైమద్ హుస్సేన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 10**

బాన్సువాడ పట్టణంలో మంగళవారం బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం పెట్టి చాకిరి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు దత్తు, నిఖిల్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు విజయ్, రాఘవ, గోవర్ధన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు







**కబురు న్యూస్ పోతంగల్ సెప్టెంబర్ 10**

పోతంగల్ మండలంలోని జల్లపల్లి ఉర్దూ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవన్ని పురస్కరించుకొని మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ కో ఆప్షన్ సభ్యులు హకీమ్ విశ్రాంతి ఉపాధ్యాయులు శంకర్ రావు, రాష్ట్రస్థాయిలో బ్యాడ్మింటన్ క్రీడాల్లో సిల్వర్ మెడల్స్ సాధించిన ఆఫ్రిన్ బెగంలకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకరరావు ఉపాధ్యాయుల వద్ద విద్యార్థులు నేర్చుకున్న ఎందరో సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూజించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఎంఏ హకీమ్, కిషన్, పీరాజీ, రాములు, ఉన్నిసా, రేష్మ బేగం, షహీన్ సుల్తానా, సంధ్య, పార్థసారథి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతాపూర్ లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు...



**కబురు న్యూస్ బిచ్కుంద సెప్టెంబర్ 10**

బిచ్కుంద మండలంలోని శాంతాపూర్ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం శాంతాపూర్ గ్రామానికి చెందిన అనంతరెడ్డి దంపతులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పర్వతారోహకుడిని అభినందించిన ఎమ్మెల్యే,కలెక్టర్,సీపీ







**కబురు న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 10 :**

పర్వతారోహణ పట్ల అభిరుచిని పెంపొందించుకుని ప్రపంచ ప్రఖ్యాత పర్వతాలను అధిరోహిస్తున్న నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం నాళేశ్వర్ గ్రామానికి చెందిన ఏ.మారుతిని మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ అభినందించి శాలువాలతో సత్కరించారు.ఎవరెస్టు పర్వతాన్ని అధిరోహించేందుకు సమాయత్తమైంది మారుతి,ఇప్పటికే కిలిమంజారో పర్వతాన్ని, రష్యాలోని అత్యంత ఎత్తైన ఎల్బ్రోస్ పర్వతాలను అధిరోహించడం ఎంతో గొప్ప విషయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.జిల్లాకు,రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తెస్తున్న మారుతి ఎవరెస్టు అధిరోహణ లక్ష్యాన్ని సైతం సాధించాలని ఆకాంక్షించారు.పర్వతారోహకుడు మారుతికి అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని అన్నారు.

# ఇద్దరు మట్కా రాయుళ్ల అరెస్ట్...

## ఎనిమిది వేలు స్వాధీనం..

**కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్10..**

బోధన్ పట్టణంలో మట్కా ఆడుతున్నారని సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి ఇద్దరు మట్కారాయుల్లను పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. మట్కా ఆడుతున్నారన్న పక్క సమాచారం మేరకు అధికారులు దాడులు చేసి ఇద్దరూ మట్కారాయుల్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఎనిమిది వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకుని నిందితులను పట్టణ ఠాణా కు అప్పగించారని సీఐ వెంకట నారాయణ తెలిపారు.

# చాకలి ఐలమ్మ కు నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు

**కబురు న్యూస్, ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 10**

కరీంనగర్ నిజాంబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం లో బీసీ అభ్యర్థులకే అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలి.. చాకలి ఐలమ్మ పోరాటాల వీరనారి ఆమె ఉద్యమాలను ఆమె ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని బీసీలందరూ హక్కుల కోసం పోరాటం చేయాలని ఈరోజు బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శి పెద్ది శ్రీధర్ రాజు జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ మాట్లాడుతూ సాహసంగా అనేక మందిని ఎదిరించి పోరాటాలు చేసి బీసీల ఆత్మస్థైర్యం నింపిన వీర వనిత ఇలాంటి ఉద్యమ నాయకురాలిని ఆదర్శంగా తీసుకోవాలి రాబోయే కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల స్థానం లో జరిగే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించాలని బీసీ సంఘాల జేఏసీ ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలను కోరడం జరిగింది



జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీ లకు సముచిత స్థానం కల్పించాలి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీసీలందరూ కూడా ఉద్యమ నాయకురాలి ఆశయ సాధనకు కృషి చేయాలి కరీంనగర్ మెదక్ నిజాంబాద్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఏ రాజకీయ పార్టీ అయినా బీసీలకు మద్దతు ప్రకటిస్తే ఆ రాజకీయ పార్టీకే అందరూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ సంఘాల జేఏసీ పక్షాన కోరుతున్నాం 60 శాతం ఓట్లు ఉన్నా బీసీలు ఇతరులకు ఎందుకు ఓట్లు వేయాలి అనేది మనం ఆలోచించాలి మన ఓట్లు మనమే వేసుకోవాలని ఐలమ్మ వర్ధంతి సాక్షిగా మనమందరం ప్రమాణం చేయాలి బీసీలందరూ ఐక్యంగా లేకపోవడం వల్లే రాజకీయ పార్టీలు మనం పట్టించుకోవడం లేదు మనమందరం ఐక్యంగా ఉన్నప్పుడు అన్ని సాధించడం సాధ్యమవుతుంది కాబట్టి బీసీలరా అందరు మేల్కొని వచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని రాబోయే పట్టభద్రులు ఎన్నికలలో బీసీ అభ్యర్థిని గెలిపించుకుందాం రాజకీయ పార్టీలు విస్మరిస్తే ఏ పార్టీ మద్దతు లేకున్నా స్వతంత్రంగా ఒక బీసీ అభ్యర్థిని బరిలో ఉంచి భారీ మెజార్టీతో గెలిపించుకుందాం బీసీ బీసీల ఐక్యతను కాపాడుకుందాం ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ మియాపూర్ రవీంద్ర చారి బీసీ నాయకులు గరిక కోటేశ్వర్ సాయి రాజు రమేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## బోధన్ లో శిశువు అదృశ్యం...



కబురు న్యూస్,బోధన్ సెప్టెఇంబర్10..

బోధన్ పట్టణంలో శిశువు అదృశ్యమైనట్లు పట్టణ ఠాణా సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మహిళ యాచకురాలు పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ ప్రాంతంలో సోమవారం రాత్రి తన పదినెలల పాపతో నిద్రపోయింది. రాత్రి 11గంటల సమయంలో బాధిత మహిళ బహిర్భూమికి వెళ్లి తిరిగి వచ్చే వరకు తన పాప కనపించడంలేదని భాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం స్థానిక కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసు సిబ్బంది కొన్ని శరీర అవయవవాలను గుర్తించి ఫోరెన్సిక్ పరీక్షకు పంపించినట్లు సీఐ తెలిపారు.

## కుంట ఆక్రమణ... ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు.. రైతులు...

- తాసిల్దార్ క్షేత్రస్థాయి పరిశీలన...

కబురు న్యూస్, శంకరపట్నం సెప్టెంబర్ 10

కుంట ఆక్రమణకు గురి చేసి రెవెన్యూ అధికారులను మంచిగా చేసుకొని కుంట భూమిని ఆర్ ఓ ఆర్ ద్వారా పట్టా చేసుకున్నరని గ్రామ రైతులు గ్రామస్తులు హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు గ్రామస్తులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని మెట్ పల్లి గ్రామంలో గల చీకటి వానికుంట సుమారు 70 ఎకరాలు ఉంటుందని,135,137,140 సర్వే నంబర్లు ఉన్నాయని గ్రామానికి చెందిన, బొంగోని, బాకారపు సంపత్, అనే వ్యక్తులు 135,137 సర్వే నంబర్లు రెవెన్యూ అధికారులను మంచిగా చేసుకొని ఆర్ ఓ ఆర్ ద్వారా పట్టాలు చేసుకుని కుంట తూమును ధ్వంసం చేసి ఏదో సాగు చేసుకుని పంటలు పండించుకుంటున్నారని రమేష్, సంపత్ తూమును ధ్వంసం చేయడంతో కుంటలో నీరు నిలువకపోవడంతో పరిసరాల రైతులకు సాగునూరు లేక పొలాలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుంట ఆక్రమణపై హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేయగా శంకరపట్నం తాసిల్దార్ బత్తుల భాస్కర్ క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు రైతులు తెలిపారు.పరిశీలన వెల్లడైన సమాచారాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తా..తాసిల్దార్ బత్తుల భాస్కర్...మెట్ పల్లి గ్రామంలోని చీకటివానికుంట ఆక్రమించి తూమును ధ్వంసం చేసినట్లు గ్రామ రైతులు గ్రామస్తులు హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేయగా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసినట్లు పేర్కొన్నారు తన పరిశ్రమంలో వెల్లడైన ప్రతి సమాచారాన్ని నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేయడం జరుగుతుందని తాసిల్దార్ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాసరెడ్డి, రైతులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ప్రజలు గుండెల్లో మీ స్థానం ఎన్నటికీ చిరస్థాయిగా ఉంటుంది..

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డిబి.నాగభూషణం

కబురు న్యూస్, సంగారెడ్డి ప్రతినిధి

“బాపు కేసీఆర్” మీరు నిస్వార్థంగా, 14 సంవత్సరాలు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి, ఎన్నో, ఉద్యమాలు చేసి, కేంద్ర ప్రభుత్వాలతో, కొట్లాడి, తెలంగాణా రాస్ట్రాన్ని తీసుకొని వచ్చి,10 సంవత్సరాల సుపరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల లో దేశం లోనే మొదటి స్థానంలో నిలబెట్టి, ప్రజా సంక్షేమాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన మీరు ప్రజల గుండెల్లో ఎన్నటికీ చిరస్థాయిగా ఉంటారని సంగారెడ్డి జిల్లా జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డిబి.నాగభూషణం అభిప్రాయపడ్డారు. ఆయన జోగిపేటలో మాట్లాడుతూ అనేక ప్రాజెక్టులు కట్టి దేశం గర్వించదగ్గ కాళేశ్వరం లాంటి బహుళర్ధ ప్రాజెక్ట్ కట్టి వరి దాన్యం పండించి పంజాబ్ రాష్ట్రాన్ని అదిక మించి, తెలంగాణాను అన్నపూర్ణగా మార్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. అంతేకాకుండా రాజకీయంగా ఎంతో మందికి ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలుగా అనేక పదవులు కట్టబెట్టి వారికి సమాజంలో గౌరవం కల్పించారని, కానీ కుందూరు ఆయనని వారివారి స్వలాభల కోసం పార్టీ పిరాంచి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం బ్రతుకుందని చెప్పేందుకు కోర్టు ఇచ్చిన తీర్పే నిదర్శనమని అన్నారు. మళ్ళీ ప్రజలు బీఆర్ఎస్ కు పట్టం కట్టే రోజులు దగ్గిరిలోనే ఉన్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మద్యపానం సేవించడానికి అడ్డగా మారిన నాయిని చెరువు కట్ట

కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట సెప్టెంబర్ 10

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో నాయిని చెరువు కట్ట పైన మొన్న జరిగిన ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రులు హెలిప్యాడ్ దిగడానికి స్థలాన్ని కేటాయించడం జరిగింది. అటువంటి నేలపైన ప్రతిరోజు సాయంత్రం వేళ చాలా రోజుల నుండి మద్యం సేవించడానికి అడ్డగా మారిన హెలిప్యాడ్ లో యువత రాత్రి అయితే చాలు చెరువు కట్ట పైన మద్యం సేవించి బర్త్డే పార్టీలు చేసుకుంటూ మద్యం బాటిల్లను పగలకొడుతూన్నారు

ఇదే కట్టమీద ఫ్రీడమ్ మైదానం కూడా ఏర్పాటు చేయడం జరిగినది ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మలు ఆడడం జరుగుతుంది గణేషు నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గణనాధులను నాయిని చేరువు లోకి నిమజ్జనం చేయడానికి ఇదే కట్ట మీది నుండి క్రేన్ ద్వారా నిమజ్జనం చేసుకోవడం జరుగుతుందని జమ్మికుంట పట్టణంలోని ప్రజలు ప్రతి ఒక్కరు ఇక్కడికి చేరుకుంటారని నిమజ్జనంలో భాగంగా కాళ్లకు చెప్పులు లేకుండా వస్తారు

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలి

- ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమీక్ష..
- శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్,సీ.పీ..
- అపశృతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశం..










కబురు న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 10 :

ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు.పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాన్ని పరిశీలించారు. అంతకుముందు పోలీస్ కమిషనరేట్ లో ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి కలెక్టర్, సీ.పీ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లతో కలిసి సంబంధిత అధికారులతో వినాయనక నిమజ్జనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే,అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అపశ్రుతులు తావులేకుండా ఆనందోత్సాహాల నడుమ భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం జరుపుకోవాలని ప్రజలను కోరారు.ఎలాంటి వదంతులను నమ్మవద్దని, పరస్పర సహకారంతో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు.సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు.నిజామాబాద్ తో పాటు బోధన్, ఆర్మూర్ పట్టణాలలో సైతం నిమజ్జన ఉత్సవం సాఫీగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ వేడుకల సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టించేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. ఈ మేరకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని,శోభాయాత్ర కొనసాగే మార్గాలలో సీ.సీ కెమెరా నిఘా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని సీ.పీ కల్మేశ్వర్ తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈసారి అదనంగా మరో 20 శాతం వరకు వినాయక ప్రతిమలు ప్రతిష్టించడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తామన్నారు.కాగా, జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని బాసర బ్రిడ్జి వరకు గల మార్గాన్నికలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సీ.పీ కల్మేశ్వర్ పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి పరీవాహక ప్రాంతాన్ని పరిశీలించారు. భారీ విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న ప్రమాదానికి కూడా ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలన్నీ చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా బాసర బ్రిడ్జి వద్ద కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని హితవు పలికారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో,పంచాయతీరాజ్, ఫిషరీస్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు.జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి తరలించాలని సూచించారు. ఈ మేరకు నందిపేట మండలం ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.బాసర బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వన్ వే విధానాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు.కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం...

కబురు న్యూస్, హుజురాబాద్/ ప్రతినిధి



తెలంగాణలో అతి కొద్ది సమయంలోనే ఉప ఎన్నికలు రాక తప్పదని అందులో పార్టీ మారిన ఎమ్మెల్యేలంతా ఓటమి పాలవడం ఖాయమని, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదులోని బీఆర్ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి తనతో పాటు వివేక్ హైకోర్టులో వేసిన పిటిషన్ ద్వారా హైకోర్టులో అద్భుతమైన తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ డబుల్ స్టాండర్డ్ గా మిగిలిపోయింది అన్నారు. హిమాచల్ ప్రదేశ్ లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపికి ఓటు వేస్తే 48 గంటల్లోపే కాంగ్రెస్ పార్టీ వారిపై అనార్హత వేటు వేసిందని అన్నారు. అనహర్హత వేటు వేసిన ఆ ఎమ్మెల్యేలకు పెన్షన్ కూడా ఇవ్వద్దని నిర్ణయం తీసుకున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్ తో పాటు ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ నే అధికారంలో ఉన్నప్పుడు డబుల్ స్టాండర్డ్ గా ఎందుకు వ్యవహరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. హిమాచల్ ప్రదేశ్ లో అనర్హత వేటు వేస్తారని, కర్ణాటకలో కాపాడుకుంటారని, తెలంగాణలో మాత్రం ఇన్సెంటివ్స్ ఇచ్చి మరి పార్టీలో చేర్చుకుంటారని ఎద్దేవా చేశారు. ఈరోజు భారతదేశ మొత్తం రాహుల్ గాంధీని చూస్తుందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఎలాగో క్యారెక్టర్ లేదని ప్రజలకు తెలిసిపోయిందని, రాహుల్ గాంధీ రేపు ఏం చేస్తారు అనేది దేశం మొత్తం ఎదురు చూస్తుందన్నారు. రాహుల్ గాంధీ దేశంలో ఎక్కడికిపోయినా రాజ్యాంగం వెంటబెట్టుకొని వెళు _న్నారని, డిపెండింగ్ ద కాన్స్టిట్యూషన్ అని వారి మేనిఫెస్టోలో పెట్టారని అన్నారు. ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యే, ఎంపీ ఎవరైనా పార్టీ మారితే వారిపై అనర్హత వేటు తీసుకొస్తామని ఆ మేనిఫెస్టోలోని 22వ పేజీలో స్వయంగా రాహుల్ గాంధీ చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నానన్నారు. పార్టీ మారిన వారిపై తీసుకునే చర్యలపై రాహుల్ గాంధీ నిర్ణయం కోసం దేశం మొత్తం ఎదురు చూస్తుందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీగా ఉన్నప్పుడు దేశంలో మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఒక్కో రాష్ట్రానికి ఒక్కో పాలసీ ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. మూడు రాష్ట్రాల్లో మూడు విధానాలతో ఉండే పార్టీని జాతీయ పార్టీ అనడం కంటే సబ్ రీజియన్ పార్టీ అనడం సరైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంపాదించిన అవినీతి సొమ్ముతో పదిమంది ఎమ్మెల్యేలను 1000 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన విషయాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. హైదరాబాద్ రోడ్లమీద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తిరగనివ్వనని చెప్పిన ఎమ్మెల్యే దానం నాగేందర్ ను నెలరోజుల తర్వాత అదే రోడ్లమీద ఉరికించడం ఖాయమని అన్నారు. స్పీకర్ కూడా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని, స్పీకర్ తీసుకునే నిర్ణయంతోనే వారికి న్యాయస్థానాల మీద ఎంతవరకు గౌరవం ఉంటుందో తెలిసిపోతుందన్నారు. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోకపోతే సుమోటాగా స్వీకరించి న్యాయస్థానమే నిర్ణయం తీసుకుంటామని చెప్పిన విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలన్నారు. ఉప ఉప ఎన్నికల సమయం ఎంత దూరంలో లేదని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కూడా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది బీఆర్ఎస్ పార్టీ విజయమని, అద్భుతమైన నిర్ణయం తీసుకున్న న్యాయస్థానానికి కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



## ధర్మారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

కబురు న్యూస్, ధర్మారం :

తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ధర్మారం మండల కేంద్రంలో రజక సంఘం, అలయన్స్ క్లబ్ అప్ ధర్మారం ఆధ్వర్యంలో వేరు వేరుగా చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి రజకులు, అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు రామడుగు రాజేష్ మాట్లాడుతూ : చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని ఆమె తిరుగుబాటు గుర్తుకు చేసుకున్నారు. చాకలి ఐలమ్మ నింపిన స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామని వారు అన్నారు. చాకలి ఐలమ్మ తెలంగాణ వీర వనిత అని రాజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని వారన్నారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షుడు మామిడిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ : చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ వీర వనిత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఎర్రవెల్లి రాము, లింగంపల్లి రమేష్, మాల్యాల రాజేశం,కాల్వ లింగయ్య అలయన్స్ క్లబ్ సభ్యులు తోడేటి మురళి గౌడ్,అమరపల్లి నారాయణ, బైరి చంద్రమౌళి, ఎండి బాబా పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వేంటనే అమలు చేయాలి

**– ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**

కబురు న్యూస్, కథలపూర్: సెప్టెంబర్ 10



షెడ్యూల్డ్ కులాల జనాభా దామాషా ప్రకారం ఎబిసిడి వర్గీకరణ కావాలనే న్యాయ పోరాటం సుప్రీం కోర్టు తీర్పుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించినట్లు ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరారు.

బుధవారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ వద్ద జరిగిన సమావేశంలో పేట భాస్కర్ మాట్లాడుతూ వర్గీకరణ అంటే కేవలం మాల మాదిగల పంచాయతీ కాదని 59 కులాల న్యాయబద్దమైన పోరాటమని ఎస్సీ వర్గీకరణ వల్ల జనాభా దామాషా ప్రకారం ఎస్సీలలోని అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని ఆగష్టు 1 వ తేదీన ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో భర్తీ చేయబోయే ఉద్యోగ నియామకాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలని, ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ లకు అలాగే ఇవ్వబోయే నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పేట భాస్కర్ కోరారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుంటదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మాదిగ విద్యార్థులు ,నిరుద్యోగులు ఎంతో ఆశ పెట్టుకొని వేచి చూస్తున్నారని , వారికి తగిన న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు ఉండాలని పేట భాస్కర్ స్పష్టం చేశారు ఈ కార్యమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దూమల గంగారాం, సురుగు శ్రీను (జగన్) జిల్లా అధికార ప్రతినిధి బెజ్జెంకి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు బొనగిరి కిషన్,శనిగారపు రాజేష్, కథలాపూర్ మండల మాజీ అధ్యక్షులు తెడ్డు గంగారాం మండల నాయకులు పాలేపు సంజీవ్, పానుగంటి ప్రశాంత్,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ - హసన్ పర్తి కొత్త రైల్వే లేన్ కు అనుమతి ఇవ్వండి

**– ఉప్పల్ రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయండి**

**– జమ్మికుంటలో దక్షిణ్ ఎక్స్ ప్రెస్ ఆగేలా ఆదేశించండి**

**– రైల్వే మంత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లేఖ**

కబురు న్యూస్, కరీంనగర్: సెప్టెంబర్ 10



కరీంనగర్ – హసన్ పర్తి కొత్త రైల్వే లేన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక (డీపీఆర్) సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. ఢిల్లీలో అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు లేఖను అందజేశారు.కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61.8 కి.మీల మేరకు నిర్మించే కొత్త రైల్వే లేన్ కు రూ.1415 కోట్లు వ్యయం అవుతుందని, ఈ మేరకు డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. రైల్వే బోర్డులో ఈ అంశం పెండింగ్ లో ఉందని, తక్షణమే ఆమోదం తెలపాలని కోరారు. కొత్త రైల్వే లేన్ నిర్మాణం పూర్తయితే తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కరీంనగర్ – వరంగల్ మధ్య వాణిజ్య కనెక్టివిటీ పెరిగి ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ ఎక్స్ ప్రెస్ రైలు ఆగేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ రైల్వే మంత్రికి బండి సంజయ్ మరో లేఖ అందజేశారు. ఉప్పల్ స్టేషన్ అప్ గ్రేడ్ లో భాగంగా ప్లాట్ ఫాం, రైల్వే స్టేషన్ భవనాన్ని ఆధునీకరించాలని, కొత్త రైల్వే సేవలను ప్రవేశపెట్టాలని కోరారు. ప్రయాణీకుల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలన మెరుగుపర్చాలని, పార్కింగ్ ను విస్తరించాలని, సోలార్ ప్యానెళ్లను అమర్చాలని, టిక్కెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను మెరుగుపర్చాలని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఉప్పల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి నిధులను

## మండల కేంద్రంలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



కబురు న్యూస్, నిజాంపేట్ ప్రతినిది...

నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలి సంఘం 11వ వార్షికోత్సవంలో భాగంగా ఫర్టిలైజర్ దుకాణదారుల సహకారంతో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రతి సంవత్సరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షులు కొమ్మటబాగులు, ఉపాధ్యక్షులు దండు సురేందర్,గేరిగంటి రాజేష్, జాల నర్సింలు,బండారి నర్సింలు, మంగలి బిక్షపతి, కొమ్మట ఎల్లం, నవీన్, కుమార్, యాదగిరి, అనిల్, ప్రశాంత్, ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి పై ప్రజలు, విద్యార్థులు భయపడవలసిన అవసరం లేదు.



**ఐ సి టి సి కౌన్సిలర్ అంగరి రమేష్.**

కబురు న్యూస్, మెట్ పల్లి, సెప్టెంబర్ 10.

హెచ్ఐవి పై ప్రజలు విద్యార్థులు ఎలాంటి భయాందోళన పడాల్సిన అవసరం లేదని ఐసీటీసీ కౌన్సిలర్ అంగరి రమేష్ కుమార్ మంగళవారం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు మెట్ పల్లి మండలం వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎయిడ్స్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి ప్రభుత్వ ఐసీటీసీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ చేసారు. ఎయిడ్స్ పేరు వింటేనే భయపడే రోజులు పోయాయి అని, ఈ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రాస్తులపై సమాజంలో ఎలాంటి వివక్షత, చూపకూడదని, అనుమానం ఉన్నవాళ్లు ఎలాంటి ఆందోళన చెందకుండా, మెట్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్ లోని ఐసీటీసీ విభాగంలో సంప్రదిస్తే ఉచిత నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని, వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్ జీవో సిబ్బంది రవళి, పిల్లి రాణి, ప్రధానోపాధ్యాయులు యస్. రవీందర్, ఉపాధ్యాయులు ఏ. నర్సయ్య, విజయకుమార్, జగన్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంను సందర్శించిన విలీన విద్యా సమన్వయకర్త



కబురు న్యూస్,వనపర్తి ప్రతినిధి:

వనపర్తి జిల్లాకేంద్రం లో గల భవిత వనరుల కేంద్రంను మంగళవారం జిల్లా విలీన విద్య సమన్వయకర్త యుగంధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న స్పీచ్ థెరపీ క్యాంపులో పిల్లల యొక్క డెవలప్మెంట్ ను స్పీచ్ థెరపీస్టు ను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించి వివరాలను నమోదు చేయాలని,ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ క్యాంపుకు హాజరైన విద్యార్థుల వివరాలు,భవిత పిల్లల ఎన్రోల్మెంట్ పెంచాలని, ఇంటివద్ద విద్య కార్యక్రమాన్ని కొనసాగించాలని ఐ ఈ ఆర్ పి లకు సూచించారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను అందించాలని అన్నారు. ప్రతి భవిత కేంద్రంలో పిల్లల యొక్క ప్రొఫైల్, ఐ ఈ పి లను అప్డేట్ చేసుకోవాలని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం ను తనిఖీ చేశారు. భవిత కేంద్రంకు హాజరయ్యే పిల్లలకు ట్రావెలింగ్ అలవెన్స్ ప్రభుత్వం కల్పిస్తున్నదని,ఉచిత ఉపకరణాలు,మధ్యాహ్న భోజనం,ఉచిత పాఠ్యపుస్తకాలు,రెండు జతల యూనిఫామ్స్ మొదలైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు ఉదయ్, ఉమ, స్పీచ్ థెరపీస్టు రమేష్ పాల్గొన్నారు.

## పాఠశాలలో మట్టితో వినాయకుడుని తయారుచేసిన విద్యార్థులు

కబురు న్యూస్,నిజాంపేట్ ప్రతినిది...



నిజాంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణ రహిత మట్టి గణపతిని ఐదో తరగతి విద్యార్థులు ప్రతిష్టించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసే విగ్రహాల వల్ల పర్యావరణానికి జరిగే నష్టాలు వివరిస్తూ మట్టితో తయారు చేసే విగ్రహాల వల్ల ఉపయోగాలను తెలియజేయడమే ముఖ్య ఉద్దేశమని విద్యార్థులు తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుదాం కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలన్నారు.

## అద్భుతమైన పానీయం..

**ఈ టీ డైలీ తాగితే డయాబెటిస్‌తో పాటు ఆ సమస్యలకు ఛూమంత్రం వేసినట్లే..**

వెల్లుల్లిలో అనేక రకాల ఔషధగుణాలు దాగున్నాయి.. అందుకే వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.. సాధారణంగా ఇప్పటి వరకు మన అల్లం లేదా ఇతర రకాల టీలను తాగి ఉంటాం.. అయితే.. కాస్త భిన్నమైన వెల్లుల్లి టీ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. దీనికి సంబంధించిన ప్రయోజనాల గురించి తెలుసుకుంటే.. ఆశ్చర్యపోవాల్సిందేనని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లి టీ తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఈ టీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. వాస్తవానికి చాలామంది వెల్లుల్లి రెబ్బలను, పానీయాన్ని ఉదయాన్నే తీసుకుంటారు.

## కరాటే లో ప్రతిభ కనబరిచిన ఖని నారాయణ పాఠశాల విద్యార్థి:

కబురు న్యూస్,పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: రామగుండం:సెప్టెంబర్ 10:



రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ఖని నారాయణ పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచారు. ఈ నెల 8వ తేదీన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గల పద్మశాలి సంఘ భవనం లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కుంపు, కరాటే పోటీల్లో గోదావరిఖని నారాయణ పాఠశాల విద్యార్థి ధీమన్ పాల్గొని ( 5వ తరగతి) ఆల్ కలర్స్ బెల్ట్ విభాగంలో కటాస్, కుమ్మితే విభాగంలో బంగారు, కాంస్య పతకాలు సాధించాడు అని నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ రజిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థినిని మంగళవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సంగారెడ్డి జిల్లా కిషన్ మోర్చ కార్యవర్గ సభ్యులు గా పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి నియామకం



కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామక పత్రం అందుకున్న జిన్నారం మండల సోలక్ పల్లి పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి వంగేటి ప్రతాపరెడ్డి, జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వంగేటి రాజిరెడ్డి జిన్నారం మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి గుమ్మడిదల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు యాదగిరి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మా రాళ్లకత్వ గ్రామాన్ని పరిరక్షించుకోవడం కోసం ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుడతాం

- కంకర క్రషర్స్ క్వారీల తొలగించాలని తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని కోరిన రాళ్లకత్వ గ్రామ ప్రజలు

కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం సోలక్పల్లి రెవెన్యూ రాళ్లకత్వ గ్రామ శివారిలో ఏర్పాటు చేస్తున్న నూతన కంకర క్రషర్ క్వారీల తొలగించాలని కంకర క్రషర్ క్వారీల ద్వారా గ్రామప్రజలకు సమస్యలు జరుగుతున్న అనేక ఇబ్బందులను పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు ప్రభుత్వ విచారణ నిమిత్తం వాస్తవ సమాచారాన్ని స్వీకరించుట కొరకు స్టేట్ మైన్స్ ఆఫ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మైనింగ్ ఏడి సంగారెడ్డి డిడి నిజాంబాద్ రెవెన్యూ అధికారులు విచ్చేసి రాళ్లకత్వ గ్రామ ఏర్పాటుచేసిన కంకర క్రషర్స్ క్వారీలను ఏర్పాటుకు పొందిన అనుమతులను పరిశీలించి స్థలాన్ని పరిశీలించడం జరిగింది. గ్రామస్తులు చుట్టుపక్కల ఉన్న చెరువులను కుంటలను కాలువలను పంట పొలాలను చూపించడం జరిగింది రైతులు వాస్తవ సమాచారాన్ని ఉన్నతాధికారులకు రిపోర్ట్ ద్వారా మా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న గోరాతి ఘోరమైనటువంటి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి మా గ్రామ కుటుంబాలకు న్యాయం చేయాలని విచ్చేసిన అధికారులకు బాధతో కోరడం జరిగింది.ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే గ్రామ ప్రజల మీద మేము గ్రామ శ్రేయస్సు కోసం మా ప్రాణాలను రక్షించుకోవడం కోసం, వివిధ రకాల సమస్యల నుండి రక్షించుకోవడం కోసం ప్రజా ఉద్యమాలు చేపడతామని, ఏవైనా అవాంఛనీయ సమస్యలు తలెత్తితే పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని మా గ్రామ ప్రజలందరూ ముక్తకంఠంతో ప్రభుత్వం డిమాండ్ చేస్తున్న అన్నారు.

# భూసేకరణ అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలి-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- అంతర్గాం మండల పరిధి లోని మొగిలి పహాడ్, రామగిరి మండలాల్లోని భూసేకరణ సమస్యల క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్:

కబురు న్యూస్, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: అంతర్గాం:సెప్టెంబర్ 10:





పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలం మొగిలి పహాడ్ గ్రామంలో భూ సేకరణ పై వచ్చే అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సింగరేణి, ఎన్టిపిసి భూ సేకరణ అంశంలో ఉన్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతర్గాం మండలం మొగల్ పహాడ్ గ్రామంలో ఎన్టిపిసి సంస్థ యాష్ ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన 606 ఎకరాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ సేకరణ పై రైతుల నుంచి వస్తున్న అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని, అభ్యంతరాల పై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో సింగరేణి భూసేకరణ సంస్థ సంబంధించి పెండింగ్ ఉన్న ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు. సింగరేణి కోసం ఆర్జి1 లో 49 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని, ఇదే గ్రామంలో ఉన్న 269 ఎకరాల ప్రభుత్వ సింగరేణికు లిజ్ ఇచ్చామని తెలిపారు. ఈ భూముల్లో పొజిషన్ లో ఉంటూ సాగు చేసుకుంటున్నట్లు కొందరు రైతులు అందించిన దరఖాస్తుల మేరకు ఎంజాయ్మెంట్ సర్వేను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఎంజాయ్మెంట్ సర్వే క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా నిర్వహించి వాటి ఫలితాలు నోటీసు బోర్డుపై అతికించాలని, దానిపై కూడా ఏదైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, అంతర్గం తహసిల్దార్ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్కుల్లోచాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం

- నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ..
- ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తితో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారి అధ్య క్షతన కాంగ్రెస్ ప్రభుత్వం
- ముందుకు సాగుతుంది నీలం మధు ముదిరాజ్..
- అతిత్వరలో రాహుల్ గాంధీ గారు చెప్పినట్టు రాష్ట్రంలో బీసీ కులగణన
- చిట్కుల్ లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు...

కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.





సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం చిట్కుల్ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఎన్.ఎం.ఆర్ యువసేన ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది, తెలంగాణ తొలి భూ పోరాట వనిత, నిజాం రజాకార్లకు అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని చిట్కుల్లోని ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు. నిజాం రజాకార్ల నిరంకుశ పాలనలో వెట్టి చాకిరితో మగ్గిపోయిన బతుకులను బాగు చేయడానికి, బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడు ఆమె చేపట్టిన ఉద్యమం అణచివేతను ప్రశ్నించేలా ప్రజలలో చైతన్యం తీసుకుని వచ్చిందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో దేశంలోనే అతి పెద్ద కాంస్య విగ్రహాన్ని చిట్కుల్ గ్రామంలో ప్రతిష్టించామని ఆయన గుర్తు చేశారు.అదే ఐలమ్మ పోరాట పటిమ, ధైర్యాన్ని ఆసరాగా చేసుకుని తాను సైతం ముందుకు వెళ్తున్నానని తెలిపారు. ఆమె స్ఫూర్తితో సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసమే తాను ఎల్లప్పుడూ కృషి చేస్తూ స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని వెల్లడించారు. ప్రజలే తన కుటుంబంగా ముందుకు వెళ్తూ వారి ఆధారభిమానాలతో మరింత సేవ చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మన రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాకలి వెంకటేష్, మాజి సర్పంచ్ సుంకరి రవీందర్, మాజి ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వి నారాయణ రెడ్డి,పొట్టి నారాయణ రెడ్డి, కృష్ణ,మురళీ,వెంకటేశ్, సత్యా నారాయణ,బాబు, కిషోర్, రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు

కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట సెప్టెంబర్ 10



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి కరీంనగర్ ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ మరియు ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్ లు హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి దశలో ఎన్ఎస్యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశాడు ఆ తరువాత పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా2018 సెప్టెంబర్ 18న రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ కన్వీనర్గా 2021 జూన్ 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా 2022 డిసెంబర్ 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలోప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023 జూన్ 20న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీ-పీసీసీ) ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్సీగా ఎన్నుకోబడ్డారు. ఇలా ఎన్ ఎస్ యు ఐ నాయకుని హోదా నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈరోజు దాదాపుగా 35 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి నమ్మకంగా పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకునిగా క్రమశిక్షణతో ఎల్లప్పుడూ పార్టీ సేవా కార్యక్రమాలు చేసుకుంటూ మరియు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీద ప్రజాగళాన్ని వినిపించుకుంటూ ఎన్ని కష్టాలు వచ్చినా ఒకటే జెండా ఒకటే జెండాగా పనిచేసుకుంటూ ఉన్నందుకు మహేష్ కి మంచి గౌరవం దక్కిందని తెలియజేస్తున్నాము. మహేష్ కష్టాన్ని మరియు అన్నగారి నిబద్ధత నీ దృష్టిలో ఉంచుకొని పార్టీ అధిష్టానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమించడం ఆనందదాయకంగా ఉందని మరియు పార్టీలో నిజాయితీగా కష్టపడ్డ వ్యక్తులకి ఏనాటికైనా తగిన గుర్తింపు వస్తుందని ఇదే స్ఫూర్తిగా తీసుకొని యువత అందరూ ఉత్సాహంతో పని చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్, ఎన్ ఎస్ యు ఐ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు సమీర్, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ


## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

కబురు న్యూస్,పెద్దపల్లి జిల్లా:ఎన్టిపిసి: సెప్టెంబర్ 10:





తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ అధ్యక్షులు ముడిమడుగుల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమానికి మార్షల్ దుర్గం నగేష్ హాజరై తమ సభ్యులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలు వేసి , కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేపట్టి నైజాం సర్కార్తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు నిరంకుశ దొరలకు, రజాకార్లకు దేష్ముఖ్ లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యంతో పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఛాకలి ఐలమ్మ తెలంగాణ వీరవనితగా, ధైర్య శాలిగా పేరు గాంచిందన్నారు. ఇలాంటి పోరాట యోధుల స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి కమిటీ సభ్యులు జిమ్మిడి అశోక్, ఆత్రం హరీష్, దూట అరుణ్ కుమార్, నాసా సునీత, దుర్గం ప్రమీల, చందనగిరి కుమార్, బొంతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## భూత్ బంగ్లాతో పుట్టినరోజు

**కబురు సినిమా సెప్టెంబర్ 10..**
చేతినిండా సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్నారు బాలీవుడ్ కథానాయకుడు అక్షయ్ కుమార్. ఈయన.. దర్శకుడు ప్రియదర్శన్‌తో ఓ హారర్ కామెడీ చిత్రం కోసం చేతులు కలిపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమాకు 'భూత్ బంగ్లా' అనే పేరును ఖరారు చేశారు. సోమవారం అక్షయ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. సినిమా ఫస్ట్‌లుక్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నారాయన. "ఈ ఏడాది నా పుట్టిన రోజును 'భూత్‌బంగ్లా'తో జరుపుకోవడం సంతోషంగా ఉంది. 14ఏళ్ల తర్వాత మళ్లీ ప్రియదర్శన్‌తో కలిసి పనిచేయడానికి చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఈ అద్భుతమైన ప్రయాణానికి మీ అందరి ఆశీర్వాదం ఉంటుందని కోరుకుంటున్నాను. 'భూత్ బంగ్లా' చేసే మాయాజాలం కోసం వేచిచూడండి" అని వ్యాఖ్యల్ని జోడించారు. ఈ పోస్టర్‌లో తన భుజాలపై పిల్లిని కూర్చోబెట్టుకొని..పాలు తాగుతూ సరికొత్తగా కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు అక్షయ్. బ్లాక్ మ్యాజిక్ ప్రధాన కథాంశంగా తీర్చిదిద్దుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది విడుదల కానుంది.

# అనుకున్నది సాధించిన 'దేవర'..

## ఫస్ట్ ఇండియన్ మూవీగా రికార్డు

**కబురు సినిమా సెప్టెంబర్ 10..**
ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'దేవర' . భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే పాటలతో పలు రికార్డులు సొంతం చేసుకున్న ఈ సినిమా తాజాగా మరో ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఇటీవల ఓవర్సీస్‌లో దీని ప్రీసేల్ టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి.యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ సినిమా ట్రైలర్ నేడు విడుదల కానుంది. ఇది రిలీజ్ కావడానికి ముందే ఓవర్సీస్‌లో ప్రీసేల్ బుకింగ్‌తో మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరుకుంది. దీంతో నార్త్ అమెరికన్ బాక్సాఫీస్‌లో అత్యంత వేగంగా టికెట్ల ప్రీసేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచింది. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందే ఈ ఘనత సాధించిన మొదటి భారతీయ చిత్రంగా రికార్డు నెలకొల్పింది. దీంతో ఎన్టీఆర్ అభిమానులు సంబరపడుతున్నారు. ట్రైలర్ రిలీజ్ అయ్యాక ఈ సంఖ్య మరింత పెరిగి మరిన్ని రికార్డులు నెలకొల్పే అవకాశముందని అనుకుంటున్నారు.




ముంబయిలో 'దేవర' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. ఎన్టీఆర్ జాన్వీకపూర్, సైఫ్ అలీఖాన్‌లు వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొని సినిమా విశేషాలు పంచుకుంటున్నారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంత నేపథ్య కథతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. రెండు భాగాలుగా ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.

# ఓటీటీలోకి విక్రమ్ లేటెస్ట్ హిట్ తంగలాన్..

**ఓటీటీలోకి** విక్రమ్ లేటెస్ట్ హిట్ తంగలాన్..స్ట్రీమింగ్ డేట్ ఇదే
చియాన్ విక్రమ్ హీరోగా విభిన్న చిత్రాల దర్శకుడు పా.రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన తంగలాన్ సినిమా ఆగస్టు 15న రిలీజైంది. ఈ పీరియడ్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంలో విక్రమ్ మరోసారి విభిన్నంగా కనిపించి ఆకట్టుకున్నాడు. ఈ చిత్రం కథాపరంగాను, కమర్షియల్?గానూ పర్వాలేదనిపించింది. అయితే, తంగలాన్ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్?కు డేట్ ఫిక్స్ అయినట్టు సమాచారం.

**తంగలాన్ ఓటీటీ:**

ప్రస్తుతం కొన్ని చోట్ల థియేటర్లలో రన్ అవుతున్న ఈ మూవీ 25 రోజులు కంప్లైంట్ చేసుకుంది. మరోవైపు




ఈ మూవీ డిజిటల్ రైట్స్ ను ప్రముఖ నెట్ ఫ్లిక్స్ సంస్థ కొనుగోలు చేసింది. ఈ సెప్టెంబరు 20న నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. రిలీజ్?కు ముందే నెట్ ఫ్లిక్స్ ఈ డీల్ చేసుకుంది. అయితే, నెట్?ఫ్లిక్స్ నుంచి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. మరో రెండ్రోజుల్లో స్ట్రీమింగ్ డేట్ అనౌన్స్ చేసే అవకాశమా ఉంది. ప్రస్తుతానికి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సెప్టెంబర్ 20న స్ట్రీమింగ్ కానుందని.. హిందీ వెర్షన్ మాత్రం సెప్టెంబర్ 27న రానుందని సమాచారం.

**తంగలాన్ కలెక్షన్లు:**

ఇప్పటి వరకు తంగలాన్ చిత్రం వరల్డ్ వైడ్ గాదాదాపు రూ.105 కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించింది. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్?తో తెరకెక్కిన ఈ మూవీ ఫుల్ రన్?లో రూ.110కోట్లను దాటే అవకాశం ఉందనే ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ కెలెక్షన్స్ బట్టి చూస్తే యావరేజ్ హిట్ గా నిలిచింది తంగలాన్.

# రాజాసాబ్ వేగం




**కబురు సినిమా సెప్టెంబర్ 10..**
ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న 'రాజా సాబ్' చిత్రీకరణ పరుగులు పెడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసరాల్లో ప్రభాస్, కథానాయికలు, కొద్దిమంది హాస్యనటులపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. మారుతి దర్శకత్వంలో టి.జి.విశ్వప్రసాద్ నిర్మిస్తున్న చిత్రమిది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తోపాటు మరో కథానాయిక ఇందులో నటిస్తోంది. హారర్ అంశాలతో కూడిన రొమాంటిక్ చిత్రమిది. ప్రభాస్ స్టైలిష్ అవతారంలో సందడి చేయనున్నారు. ప్రభాస్ చేతిలో చాలా సినిమాలే ఉన్నా, కొంతకాలంగా 'రాజా సాబ్' సినిమాపైనే దృష్టి కేంద్రీకరించారు. దాంతో సినిమా శరవేగంగా సాగుతోంది. వచ్చే వేసవి సందర్భంగా ఏప్రిల్ 10న ఈ సినిమాని పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారు. ప్రభాస్ సినిమాలకు తగ్గట్టుగానే భారీ హంగులతో 'రాజాసాబ్' రూపొందుతోంది. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు.

# వేడివేడిగా వడ్డించాలనే ముందు చెప్పలేదు

**కబురు సినిమా సెప్టెంబర్ 10..**
'మత్తు వదలరా' చిత్రంతో హీరోగా తొలి ప్రయత్నంలోనే సినీప్రియుల్ని కడుపుబ్బా నవ్వించారు శ్రీసింహా కోడూరి. ఇప్పుడీ సినిమాకి కొనసాగింపుగా 'మత్తు వదలరా 2' సిద్ధమైంది. రితేశ్ రానా తెరకెక్కించిన ఈ చిత్రం ఈ నెల 13న విడుదల కానున్న నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు శ్రీసింహా. "మత్తు వదలరా' తొలి పార్ట్‌తో పోలిస్తే ఈ రెండో భాగంలో ఫన్, థ్రిల్ డబుల్ ఉంటాయి. దీంట్లో నేను, సత్య 'హి టీమ్' ఏజెంట్స్‌గా కనిపిస్తాం. ఫరియా పాత్ర వినోదాత్మకంగా సాగుతూనే యాక్షన్ కోణంలోనూ కనిపిస్తుంది. వెన్నెల కిశోర్ తొలి పార్ట్‌కు భిన్నమైన



పాత్రలో కనిపిస్తారు. సామాజిక మాధ్యమాలతో పరిచయం లేని ప్రేక్షకులు కూడా ఎంజాయ్ చేసేలా ఈ కథ, పాత్రలు ఉంటాయి"."ఈ చిత్ర విడుదల తేదీ ప్రకటించే వరకు కూడా ఈ సినిమాని ప్రారంభించినట్లు ఎక్కడా చెప్పలేదు. ఎందుకంటే దీన్నొక కొత్త పంథాలో ప్రేక్షకుల ముందుకు తీసుకొద్దామనుకున్నాం. నిజానికి సీక్వెల్ చేస్తున్నట్లు చెబితే ప్రేక్షకుల్లో ముందు నుంచే ఓ ఆసక్తి మొదలవుతుంది. కాకపోతే అది విడుదలయ్యే నాటికి ఆ ఆసక్తి కాస్త తగ్గొచ్చు. అందుకే ప్రేక్షకుల్లో ఉన్న ఆసక్తి తగ్గక ముందే వేడివేడిగా వడ్డించాలన్న ఉద్దేశంతో సినిమా తొలి కాపీ చేతికొచ్చే వరకు దీన్ని బయటపెట్టలేదు"."ఈ చిత్ర టీజర్, ట్రైలర్, పాట చూసి హీరో ప్రభాస్ చాలా ఎగ్జైట్ అయ్యారు. ఆయనకు స్వతహాగా ఇది అంత బాగా నచ్చబట్టే ట్రైలర్ కోసం మా టీమ్‌తో అంత సేపు గడిపారు. రాజమౌళికి కూడా టీజర్, ట్రైలర్ బాగా నచ్చాయి. ఈ సినిమాని ఫ్రాంఛైజీగా కొనసాగించాలనే ఆలోచన ఉంది. ఇక నా తదుపరి చిత్రాలు చర్చల దశలో ఉన్నాయి".



# నమ్మిన సిద్ధాంతంకోసం..

**కబురు సినిమా సెప్టెంబర్ 10..**
తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుని వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది కీర్తి సురేష్. ఫిమేల్ లీడ్‌గానూ తనదైన నటనతో మెప్పిస్తోంది. ఇటీవల ఆమె ప్రధాన పాత్ర పోషించిన 'రఘు తాత' చిత్రం ఆగస్టు 15న విడుదలై థియేటర్స్‌లో మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతోంది. సెప్టెంబర్ 13 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కాబోతోంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో అందుబాటులో ఉండనుంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్ మాట్లాడుతూ 'నమ్మిన దాని కోసం నిలబడే ఓ ధైర్యశాలి పాత్రను ఈ చిత్రంలో పోషించడం ఆనందంగా ఉంది. ఆ పాత్రకు జీవం పోయడం సవాలుగా అనిపించింది. ఇప్పుడు జీ5 ద్వారా ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు చేరువ అవుతుండటం సంతోషంగా ఉంది' అని చెప్పింది. సుమన్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హొంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మించారు. ఎమోషనల్ జర్నీగా సాగే ఈ చిత్రం అందరికీ నచ్చుతుంది అని దర్శక నిర్మాతలు అన్నారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com